శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ఫ్యామిలీ డాక్టర్లుగా పిహెచ్‌సి వైద్యులు



**చేజర్ల, అక్టోబర్12, ప్రభాతవార్త:** జిల్లాలో ఇకపై ప్రాధమిక ఆరోగ్యకేంద్రాల్లోని డాక్టర్లు ఫ్యామిలీ డాక్టర్లుగా మారనున్నారని అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌ఓ , ఆత్మకూరు డివిజన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వెంకటప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం చిత్తలూరు ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలోని వైద్యులకు కొన్ని గ్రామాలు , గ్రామాల్లోని ఇళ్ళను దత్తత ఇచ్చి వారిని ఆకుటుంబాలకు ఫ్యామిలీ డాక్టర్లుగా నియమించనున్నారని ఆయన పేర్కొన్నారు. 104వాహనం గ్రామాల్లోకి వెళుతుందని అక్కడిడాక్టర్లు వైద్యసేవలు అందిస్తున్నట్లుగానే పిహెచ్‌సిలోని డాక్టర్లు కూడా కమ్యునిటీ హెల్త్ సెంటర్ల ద్వారా గ్రామాల్లో వైద్యసేవలు అందించేలా ప్రభుత్వం కొత్త విధానాన్ని రూపొందించిందన్నారు.

ఈ పథకంలో భాగంగా నెల్లూరుజిల్లాను పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేశారన్నారు. ఈనెల 21నుంచి ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో కన్నా భిన్నమైన పద్ధతిలో వైద్యసేవలు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 14రకాల వైద్యపరిక్షలను కూడా 104ద్వారా చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకోసమే గ్రామాల్లో గ్రామ సచివాలయంతోపాటు , హెల్త్ సెంటర్లను కూడా నిర్మిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు . డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తే ప్రజల మన్ననలు ఎంతగానో పొందవచ్చన్నారు. చిత్తలూరు పిహెచ్‌సిలోని రికార్డులను పరిశీలించారు. ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య సిబ్బందితో సమీక్షించారు. వ్యాక్సినేషన్ , వైద్యసేవలు , కుటుంబ నియంత్రణకేసులు తదితర విషయాలపై సిబ్బందితో చర్చించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఎన్.వెంకటాచలపతిగౌడ్, డాక్టర్ నవీన్, డాక్టర్ జ్యోతి, చేజర్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎం.ప్రమీలారాజకుమారి , చిత్తలూరు మాజీ సర్పంచ్ మోదేపల్లి పెంచలనాయుడు, హెచ్‌విలు సత్యవతి, సుప్రజ, ఆరోగ్యసిబ్బంది, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## 14న ఐటిఐలో జాబ్‌మేళా

**నెల్లూరు, అక్టోబరు12 ప్రభాతవార్త-విద్య** ఈనెల 14న నగరంలోని స్థానిక వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ బాలుర ఐటిఐ లో మెగా జాబ్‌మేళాను నిర్వహించనున్నామని కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీధర్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ది సంస్థ ఎస్ఇఇడిఎపి ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ మేళాలో 1000మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. ఎంపికైన వారికి వారి ఉద్యోగ స్థాయిని బట్టి రూ.10వేలనుండి రూ. 35వేల వరకు జీతాలు ఉంటాయని ఆయన తెలిపారు. 10వ తరగతి ఫెయిల్ అయిన వారినుండి పిజీ పూర్తిచేసిన అందరూ ఈ మేళాల్లో పాల్గొనవచ్చన్నారు.

## రాయితీలను ప్రకటించిన డిహెచ్‌ఎల్ ఎక్స్‌ప్రెస్ ఇండియా

**నెల్లూరు, అక్టోబరు12 ప్రభాతవార్త-విద్య** అగ్రగామిగా కొనసాగుతున్న ఇంటర్నేషనల్ ఎక్స్‌ప్రెస్ ప్రొవైడర్ డిహెచ్‌ఎల్ దిపావళి రాయతీలను వినియోగదారులకు ప్రకటించింది. రిటెల్ వినియోగదారులకు 2 కిలోలు అంతకన్నా ఎక్కువ ఉండే ఎగుమతులపై 50శాతం కంటే ఎక్కువగా రాయితీలను అందిస్తున్నామని సంస్థ వైస్ ప్రెసిడెంట్ సందీప్ జునేజా పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు మనకెంతో ఇష్టమైన వారికి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నా పండుగ సంతోషాలను తమ సంస్థ ద్వారా చేరవేస్తామన్నారు. సుదూర ప్రాంతాల్లో ఉన్న వారికి నమ్మకమైన, ఖచిత్తమైన డెలివరీని అనుకున్న సమయంలో అందించటం తమ సంస్థ ప్రత్యేకతన్నారు. 220 దేశాలల్లో వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్న తాము డోర్‌టూ డోర్ షిపింగ్, ట్రాకింగ్ ఆప్షన్లతో వినియోగదారలను ఆకట్టుకోవటమే లక్ష్యంగా ముందుకు వెలుతున్నామని స్పష్టంచేశారు. వినియోగదారులకు షిప్‌మెంట్ సమాచారం, స్టేటస్,వంటి సమాచారాన్ని ఇ-మెయిల్స్, మెసేజస్ ద్వారా అందిస్తున్నారు. పండుగ సందర్భంగా అందిస్తున్న రాయితీలు ఈనెల 29 వరకు తమ 650 సర్వీస్ పాయింట్స్‌వద్ద అందుబాటులో ఉన్నాయని ప్రజలు తమను ఆదరించాలని కోరారు. మరిన్ని వివరాలకు 18001113345కు కాల్‌చేయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తిపై దాడి



**కావలి రూరల్, అక్టోబరు 12 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామానికి చెందిన గుంజి హరిబాబు పూటుగా మద్యం సేవించి కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలోకి వెళ్లడంతో దొంగగా అనుమానంతో గ్రామస్తులు కొట్టారని కావలి రూరల్ సిఐ రాజేష్ తెలిపారు. పోలీస్ స్టేషన్ ముట్టడికి వచ్చిన మత్స్యకారులతో బుధవారం రాత్రి సిఐ చర్చలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ నెల 4వ తేది గుంజి హరిబాబు క్యాటరింగ్ చేసుకొని తన భార్యతో తన స్వగ్రామానికి వెళ్లడానికి అదే రోజు అర్ధరాత్రి తుమ్మలపెంటకు వెళ్లాడన్నారు.

ఆ సమయంలో పూటుగా మద్యం సేవించిన హరిబాబు మద్యం మత్తులో భార్యతో గొడవపడ్డాడని తెలిపారు. ఆ సమయంలో భార్య కోసం వెతుకులాడుతూ గ్రామంలోని ఇంటింటికి వెళ్లాడన్నారు. ఈ విధంగా తిరగడం ఏమిటని అక్కడి పెద్దమనుషులు పట్టుకోగా హరిబాబు క్రిందపడిపోయాడన్నారు. చిన్నచిన్న గాయాలయ్యాయన్నారు.

ఈ నెల 7వ తేది గ్రామ పెద్దలను విచారించగా అతను సరైన సమాధానం చెప్పడం లేదని అని చెప్పడం జరిగిందన్నారు. అక్కడి నుండి ఆయనను పంపివేయడం జరిగిందన్నారు. హరిబాబు ఈ నెల 7వ తేది ఏరియా వైద్యశాలలో చేరి అక్కడ పెద్ద మనుషులుగా వ్యవహరించిన వాయిల చిట్టిబాబు, ఆయన కుమారుడు వాయిల శ్యామ్, మరొక వ్యక్తి తనను దొంగ అనుకొని కొట్టారని ఫిర్యాదు చేశాడన్నారు. ఈ ఫిర్యాదుతో వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. హరిబాబును పిలిపించి మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని సిఐ తెలిపారు.

## కలెక్టర్‌ను కలిసిన కందుకూరు సబ్‌కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 12 ప్రభాతవార్త** కందుకూరు సబ్‌కలెక్టర్‌గా నియమితుల యిన శోభిత బుధవారం జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ట్రైనీ ఐఏఎస్ అధికారి అయిన ఈమెను రెండవ విడత శిక్షణలో భాగంగా జిల్లాలోని కందుకూరు రెవెన్యూ డివిజన్‌కు సబ్‌కలెక్టర్‌గా నియమించిన విదితమే.

# విల్లాలు...బార్లు..కార్లు
## -ప్రభుత్వ నిధులతో జల్సాలు

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 12 ప్రభాతవార్త** నెల్లూరులోని జిల్లా పౌరసరఫరాసంస్థ కార్యాలయంలోని అకౌంట్ సెక్షన్ వేదికగా భారీస్కామ్‌కు పాల్పడ్డ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, స్టేజ్-2 కాంట్రాక్టర్, వారితో చేతులు కలిపిన అధికారులు బార్లు...విల్లాలు..కార్లు తదితరాలతో జల్సాలు చేయడం గమనార్హం. కేవలం రెండున్నర సంవత్సరాల కాలంలోనే రూ. 29.78 కోట్ల ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించిన ఈ ప్రబుద్ధులు ఏకంగా బార్లలో పెట్టుబడి పెట్టడం, రూ. కోట్లాది రూపాయలతో విల్లాలు కొనుగోలు చేయడం, అపార్టుమెంట్లలో ప్లాట్లు కొనడం, ఇండ్లస్థలాలు కొనుగోలు చేయడం, కార్లు, బుల్లెట్లు కొనడం, ఖరీదైన సెల్‌ఫోన్లు వాడుతుండడం గమనార్హం. నెల్లూరులోని జిల్లా పౌరఫరాలసంస్థ కార్యాలయంలోని అకౌంట్ సెక్షన్ వేదికగా అక్షరాలా రూ. ఇరవైతొమ్మిది కోట్ల డెబ్బై ఎనిమిది లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల నాలుగు రూపాయలు (రూ. 29,78,28,804) నిధుల పక్కదారి పట్టడం విదితమే. జిల్లాతోపాటు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ అవినీతి భాగోతం అంతర్గత ఆడిట్‌లో బయటపడడం, 2020-21, 2021-22, 2022-23 (సెప్టెంబర్ నెల)కు సంబంధించి జరిగిన ఆడిట్‌లో ఈ మేరకు ప్రభుత్వ నిధులు పక్కదారిపట్టడం విదితమే. కార్యాలయంలోని అకౌంట్‌సెక్షన్‌లో పనిచేస్తున్న ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఇందులో ప్రధాన పాత్రదారి కావడం విదితమే. పౌరసరఫరాసంస్థకు సంబంధించిన అద్దెగోడవున్లకు చెల్లించాల్సిన అద్దె డబ్బులతోపాటు.ధాన్యం తోలిన రైతులకు చెల్లించాల్సిన రవాణాఛార్జీలు వరకు ఈ ప్రబుద్దులు పక్కదారి పట్టించడం గమనార్హం. మొత్తం రూ. 29.78 కోట్లు కొంతవరకు ఆన్‌లైన్ పేమెంట్ల ద్వారా పక్కదారి పట్టగా మరికొంత చెక్కులరూపంలో పక్కదారిపట్టడం విదితమే.

**ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి తొలగింపు**

జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలో జరిగిన ఈ భారీస్కామ్‌లో ప్రధాన పాత్రదారి అయిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని ఉద్యోగం నుండి పూర్తిగా తొలగించడంతోపాటు అతనికి సహకరించిన స్టేజ్-2 కాంట్రాక్టర్ కాంట్రాక్ట్‌ను రద్దు చేస్తూ రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ అధికారులు బుధవారం ఆదేశాలు జారీచేశారు. జరిగిన నిధుల కుంభకోణానికి సంబందించి ఇప్పటికే జిల్లా పౌరసరఫరాలసంస్థ మేనేజర్‌తోపాటు అయిదుమంది అధికారులను సస్పెండ్ చేసిన పౌరసరఫరాలసంస్థ అధికారులు తాజాగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని విధుల నుండి పూర్తిగా తప్పించడంతోపాటు స్టేజ్-2 కాంట్రాక్టర్ కాంట్రాక్ట్‌ను రద్దుచేయడం గమనార్హం. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి (డేటా ఎంట్రీఆపరేటర్)కు సంబంధించి 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ. 4,26,63,760 రూపాయలు, రూ. 2,25,78,061 రూపాయలు (మొత్తం రూ. 6,52,41,821 రూపాయలు), 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ. ఇక 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ. 2,59,01,522 రూపాయలు, 13,11,50,072 రూపాయలు (మొత్తం రూ. 15,70,51,594 రూపాయలు), 2022-23 (సెప్టెంబర్ వరకు) ఆర్థిక సంవత్సరంలో రూ. 7,55,35,389 రూపాయలు నెట్‌బ్యాకింగ్ ద్వారా, చెక్కుల రూపంలో పక్కదారి పట్టించిన నేపథ్యంలో ఉద్యోగం నుండి తప్పించడంతోపాటు అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేయించాలని రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ మేనేజింగ్ డైరక్టర్-వైస్‌చైర్మన్ వీరప్యాండన్ ఉత్తర్వులు జారీచేశారు. ఇక స్టేజ్-2 కాంట్రాక్టర్‌కు సంబంధించి 2021-22 ఆర్థిక సంవత్సరంలో నెట్‌బ్యాకింగ్ ద్వారా రూ. 185446090.00 రూపాయలు చెక్కుల రూపంలో రూ. 22578061.00 రూపాయలు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో నెట్‌బ్యాంకింగ్ ద్వారా రూ. 6948918.00 రూపాయలు, 2022-23 (సెప్టెంబర్ వరకు) చెక్కుల రూపంలో రూ. 16742364.00 రూపాయలు, రూ.4086829.00 రూపాయలు పొందిన నేపథ్యంలో ఆయన స్టేజ్-2 కాంట్రాక్ట్‌ను రద్దు చేయడంతోపాటు సెక్యూరిటీ డిపాజిట్, బ్యాంక్‌గ్యారెంటీలను బ్లాక్ చేయాలని అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వీరప్యాండన్ విచారణాధికారి అయిన జేసీని ఆదేశించారు. ఇక పోయిన నిధులను పూర్తిస్థాయిలో తిరిగి రాబట్టేందుకు నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొనేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు రెవెన్యూ రికవరీ యాక్ట్ అమలుచేసి వారి వారి ఆస్తులను జప్తు చేయనున్నారు.

**2007 నుండి జరిగిన లావాదేవీలపై విచారణ..**

పౌరసరఫరాలసంస్థ కార్యాలయం వేదికగా జరిగిన భారీస్కామ్‌కు పాల్పడ్డ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి 2007లో ఆ కార్యాలయంలో డేటా ఎంట్రీఆపరేటర్ (డీఈఓ) విధులు చేరిన నేపథ్యంలో అప్పటి నుండి జరిగిన ఆర్థిక లావాదేవీలపై అధికారులు విచారణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బయటపడ్డ స్కామ్ కేవలం రెండున్నర సంవత్సరాల కాలానిదే (2020-21, 2021-22 (సెప్టెంబర్ వరకు) కావడం విదితమే. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలోనే సదరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి చేతివాటంతో ఇంత పెద్ద మొత్తంలో నిధులు పక్కదారి పట్టినట్లు నిర్దారణ అయిన నేపథ్యంలో ఆయన ఉద్యోగప్రస్థానం మొదలుపెట్టినప్పటి నుండి 2020-21 వరకు ఎంతమేర అవినీతి జరిగివుంటుందోనన్న ఉద్దేశంతో అప్పటినుండి జరిగిన లావాదేవీలపై అధికారులు విచారణ జరుపుతున్నారు. మరో రెండు మూడు రోజుల్లోనే ఈ ప్రక్రియ పూర్తిచేసి విచారణాధికారి అయిన జాయింట్ కలెక్టర్ మీడియాతో సమావేశం నిర్వహించి విచారణలో వెల్లడైన వివరాలు తెలియజేయనున్నట్లు తెలుస్తోంది.

# సాంకేతికతతోనే పారదర్శకత

**కోవూరు అక్టోబర్ 12 ప్రభాతవార్త** రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న భూసర్వే, భూహక్కు కారణంగా గ్రామాలలో భూముల విషయంలో పారదర్శకత వస్తుందని నెల్లూరు ఆర్‌డిఒ మలోలా తెలిపారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయితీలో జరుగుతున్న భూహక్కు, భూసర్వే కార్యక్రమాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాలలో రికార్డుల పరంగా ఉన్న భూమికి, సాగులో ఉన్న భూమికి తేడా ఉంటుందని అన్నారు. ఈ రీ సర్వే కార్యక్రమంలో డ్రోన్‌లు



సాంకేతికత ఉపయోగించడం వలన పక్కా సమాచారం రూపొందించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ఈ మండలంలో రెండు గ్రామాలు పూర్తికాగా మిగిలిన గ్రామాలలో సర్వే జరుగుతుందని అన్నారు. రైతులుర కూడా ఈ సర్వేకి పూర్తిగా సహకారం అందించాలని అన్నారు. డివిజన్‌లోని 64 గ్రామాలలో ఈసర్వే కార్యక్రమం వేగంగా జరుగుతుందని అన్నారు. తహసిల్దారు ఎం పద్మజా, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, రెవిన్యూ ఇనస్పెక్టర్ రాకేష్, గ్రామ రెవిన్యూ అధికారులు, సచివాలయం సర్వేయర్లు ఉన్నారు.

## పురుగుమందుల అవశేషాలు లేని ఆహారం ఆరోగ్యకరం

**ఆత్మకూరు, అక్టోబర్12, ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలం కరటంపాడు పాలడిపో వద్ద బుధవారం ప్రకృతి వ్యవసాయం గురించి అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ప్రకృతివ్యవసాయ డిపిఎం మాలకొండయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగుమందుల అవశేషాలు లేని మంచి ఆహారం అందరూ తినడం ఆరోగ్యకరమన్నారు. సివన్‌రైతులు గురించి ఎస్‌టు ఎస్ అంటే విత్తనం నుంచి మళ్ళీ విత్తనం వరకు ప్రకృతి వ్యవసాయం చేసు రైతులకు ఆయన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఖర్చు



తగ్గించడం లాభాలు పొందడం , భూసారం పెంచుకోవడం , పురుగుమందులు అవశేషాలులేని మంచి ఆహారం అందరూ తినడం ఆరోగ్యకరంగా ఉండడం ప్రతి కుటుంబంలో సంతోషాలు ఉండడం ఈ వ్యవసాయ లాభాలు అని వారు వివరించారు. అందులో భాగంగా పశుపక్షాదులు మంచి ఆహారం, పాలవృద్ధి పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో భీమేష్, విజయ్, ఎం.టి.సుబ్బమ్మ, మేడం నాగరాజు, కాశి వీరనారాయణ, ప్రసాద్, పి.సుబ్బరాయుడు, దొరసానమ్మ, మమత, మాధురి, సబానా , రైతులు , ప్రకృతి వ్యవసాయ టీమ్ పాల్గొన్నారు.

# బారాషాహిద్ దర్గాను దర్శించుకున్న బనారస్ మూవి టీం

**నెల్లూరుటౌన్, అక్టోబరు 12 ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని బారాషాహిద్ దర్గాను బనారస్ మూవీ టీం బుధవారం సందర్శించింది. నవంబర్ 4న, 5భాషలలో విడుదల కానున్న బనారస్ చిత్రాన్ని విజయవంతం చేయాలని బనారస్ చిత్ర నాయక, నాయకులతో పాటు మూవీ టీం తిరుమల తిరుపతిలో వెలసియున్న కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరుని దర్శించుకుని నెల్లూరు నగరానికి చేరుకున్నారు. వైకాపా ముస్లిం మైనార్టీ నాయకులు, సినీ నటులు, ప్రముఖ దాత సోను సూద్ ట్రస్ట్ ప్రతినిధులు సమీర్‌ఖాన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని దర్గామిట్ట ప్రాంతంలో ఉన్న బారాషాహిద్ దర్గాను సందర్శించారు. ఈసంధర్భంగా బనారస్ చిత్రం ఘన విజయం సాధించాలని అల్లాహ్‌ను ప్రార్థించారు. అనంతరం దర్గా ప్రాంగణంలో ఉన్న నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ప్రముఖ దర్గాలతో పోల్చుకోబడిని భాషాషిద్ దర్గాను దర్శించుకోవడం తమ పూర్వజన్మ సుకృతం అన్నారు.

బనారస్ మూవీ నవంబర్ 4న అంగరవంగ వైభవంగా ప్రముఖ కేంద్రాలలో విడుదల కానుందని సినీ ప్రేక్షకులు సింహపురి ప్రజలు బనారస్ చిత్రాన్ని చూసి ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బనారస్ మూవీ టీం తదితరులు పాల్గొన్నారు.



# కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌ను ముట్టడించిన మత్స్యకారులు

**కావలి రూరల్, అక్టోబరు 12 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట, అన్నగారిపాళెం గ్రామ పంచాయతీల మత్స్యకారులు, మహిళలు అధిక సంఖ్యలో బుధవారం కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. ఈ ముట్టడిలో మత్స్యకారుల పెద్దలను, మత్స్యకారులను కట్టడి చేయలేని పరిస్థితి కావలి రూరల్ పోలీసులకు వచ్చింది. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడారు. బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామానికి చెందిన గుంజి హరిబాబు ఈ నెల 4వ తేది పూటుగా మద్యం సేవించి తుమ్మలపెంట గ్రామానికి చెందిన వాయిల చిట్టిబాబు ఇంటికి




అర్ధరాత్రి వచ్చాడన్నారు. వారు దొంగ అనుకొని అతనిని బంధించారన్నారు. ఈ సమయంలో రావడంతో దొంగ అనుకొని అతనిని మందలించడం జరిగిందన్నారు. హరిబాబు కాళ్ళవేళ్ల పడటంతో వదిలివేశారన్నారు.

పోలీసులు వాయిల చిట్టిబాబు, ఆయన కుమారుడు వాయిల శ్యామ్‌లపై కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌కు రావాలని ప్రతి రోజు ఫోన్ చేస్తున్నారన్నారు. సంఘటన జరిగిన సమయంలో వాయిల చిట్టిబాబు కుమారుడు లేడని అయినా కానీ అతనిపై కేసు నమోదు చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు.

## పౌరసరఫరాల శాఖ అవినీతిపై విచారణ



**ఆత్మకూరు, అక్టోబర్12, ప్రభాతవార్త:** నెల్లూరుజిల్లా పౌరసరఫరాల శాఖలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపాల్టీ ఎంజిఆర్ హాల్లో బుధవారం ఆయన లీగల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖలో జరిగిన అవినీతికి సంబంధించి ఇంతవరకు 5మందిపై చర్యలు తీసుకున్నామన్నారు. విచారణ ముగిసిన అనంతరం మిగిలినవారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. పూర్తి విచారణ అనంతరం అవినీతిలో ప్రమేయం ఉన్న అధికారులపై క్రిమినల్‌కేసులు నమోదు చేసి వారి నుంచి నగదు రికవరీ చేస్తామన్నారు. ఈ అవినీతిలో ఏ స్థాయి అధికారులున్నా ఉపేక్షించబోమన్నారు. శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జెసి వెంట ఆర్‌డిఒ కరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## స్వీపర్ సీతయ్య కుటుంబాన్ని పరామర్శించిన చైర్‌పర్సన్



**బుచ్చి అక్టోబర్ 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళి,వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి,కౌన్సిలర్ మోర్ల జయంతి, స్వీపర్ సీతయ్య కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తెల్లవారు జామున హార్ట్‌ఎటాక్‌తో మున్సిఫల్ కార్మికుడు స్వీపర్ సీతయ్య మృతి చెందడం బాధాకరమని అన్నారు.తక్షణ సహాయం కింద ఆ కుటుంబానికి 15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అన్ని విధాలా అండగా ఉంటామని కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

## జగనన్న ఇళ్ళను వెంటనే పూర్తి చేయాలి



**కావలి రూరల్, అక్టోబరు 12 ప్రభాతవార్త** జగనన్న ఇళ్ళను వెంటనే పూర్తి చేయాలని కావలి మండల ప్రత్యేకాధికారి రమేష్ తెలిపారు. కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామ పంచాయతీలో జగనన్న ఇళ్ళకు సంబంధించి కావలి ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావుతో కలిసి బుధవారం లబ్దిదారులకు మండల ప్రత్యేకాధికారి రమేష్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొంతమంది లబ్దిదారులకు 35 వేల రూపాయల వంతున ఇంటి నిర్మాణాలకు పొదుపు గ్రూపుల ద్వారా ఆర్థిక సాయాన్ని అందించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ పట్టాలు తీసుకున్న లబ్దిదారులు వెంటనే ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇళ్ళ కార్యక్రమంలో ఇచ్చిన స్థలాలలో ఇళ్లు నిర్మించుకొని డిసెంబరు నెల నాటికి గృహ ప్రవేశాలు చేయాలన్నారు. నత్తనడకన సాగుతున్న ఇళ్ళ నిర్మాణాలపై సచివాలయ ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే లబ్దిదారులకు అవసరమైన స్టీలు, సిమెంటు, కంకర సరఫరా చేయాలని ఆదేశించారు. అనంతరం సచివాలయ రికార్డులను తనిఖీ చేశారు. జగనన్న లేఅవుట్‌లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి అధికారులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు.ఎంపిడివో వెంకట సుబ్బారావు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు బాధ్యతాయుతంగా పనిచేసి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎపియం కాంతారావు, పంచాయతీ కార్యదర్శి మస్తాన్, సచివాలయ సిబ్బంది, లబ్దిదారులు, వాలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చైర్‌పర్సన్‌ని కలిసిన మెడికవర్ హాస్పటల్ సిబ్బంది



**బుచ్చి అక్టోబర్ 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళీని మెడికవర్ హాస్పటల్ హెచ్‌ఆర్ సిబ్బంది కలిశారు.మెడికవర్ హాస్పటల్ తరపున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో దళితనాయకులు భీమతాటి వెంకటరమణయ్య,మెడికవర్ హాస్పటల్ హెచ్‌ఆర్ మల్లేష్, సిబ్బంది,మార్కెటింగ్ పిఆర్ కృష్ణా, నరేష్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన



**బిట్రగుంట, అక్టోబరు 12 ప్రభాతవార్త** సమాచార హక్కు చట్టం ప్రజల ప్రాథమిక హక్కు అని దాని గురించి అవగాహన కలిగి వుండడం వల్ల ఎన్నో ప్రయోజనాలు వున్నాయని సమాచార హక్కు చట్టం ఉద్యమ కార్యకర్త, లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యుడు యం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం సమాచార హక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. సమాచార హక్కు చట్టంగా రూపొంది 17 సంవత్సరాలైందని దీని ద్వారా ప్రభుత్వ కార్యాలయాలలో జరిగే విషయాలు తదితర అంశాలు గురించి ప్రతి పౌరుడు తెలుసుకునే హక్కు కలిగిందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఈ చట్టం కింద వర్తించే 17 అంశాలతో కూడుకున్న పట్టికను ప్రజలకు అందుబాటులో వుంచాలన్నారు. ప్రజలు ఆయా విషయాలపై తగిన సమాచారాన్ని కోరితే 30 రోజుల లోగా తిరిగి సమాధానం చెప్పాలని లేనిపక్షంలో 250 రూపాయల నుండి 25 వేల రూపాయల వరకు జరిమానాగా సంబంధిత అధికారి నుండి ఫిర్యాదుదారుడు పొందవచ్చునన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు చెంచులక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్ఐ రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ



**కావలి రూరల్, అక్టోబరు 12 ప్రభాతవార్త** హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బుధవారం కావలి, పరిసర ప్రాంత నిరుపేద దివ్యాంగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సర్దార్ కిర్మాణి, రూరల్ హెడ్ కానిస్టేబుల్ షేక్ జిలానీ బాషాలు పాల్గొని దివ్యాంగులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా హ్యాపీ సేవా సంస్థ ప్రారంభించిన నాటి నుండి పేద ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. సంస్థకు మావంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా వుంటాయన్నారు. ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకొని సేవ చేయాలన్నారు. అనంతరం సర్దార్ కిర్మాణి మార్టూరు సుశీల అనే దివ్యాంగురాలికి తనవంతు సాయంగా 500 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా, బి.రేణుకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజారు, పోలీస్ స్టేషన్ ముందు దుకాణాలను తొలగించాలి

**కావలి, అక్టోబరు 12 ప్రభాతవార్త** కావలి పట్టణ నడిబొడ్డున వున్న రైతు బజారు నుండి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వరకు పార్కింగ్ ప్రదేశాన్ని ఆక్రమించి దందాలు వసూలు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోకపోవడం బాధాకరమని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని, సామాజిక కార్యకర్త చాకలకొండ శారద తెలిపారు. ఈ ప్రాంతంలో వ్యాపారాలు సాగిస్తున్న దుకాణాలను వెంటనే తొలగించి ట్రాఫిక్ సమస్యను తీర్చాలని ఆమె డిమాండ్ చేశారు. అసలే ట్రంకురోడ్డు ఆక్రమణలతో కుంచించుకొని పోతుందని, దీనికి తోడు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పార్కింగ్ స్థలాన్ని కూడా ఆక్రమించుకోవడంతో రాకపోకలకు అడ్డుగా నిలిచాయని తెలిపారు. రాజకీయ పార్టీల నేతలు బదనాం చేస్తూ ఆక్రమించి నడుపుతున్న దుకాణాలను రాజకీయాలకు అతీతంగా తొలగించాలని ఆమె కోరారు. కావలి డిఎస్పీ, కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు వెంటనే స్పందించి రైతు బజారుకు, పోలీస్ స్టేషన్‌కు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని ఆమె కోరారు.

## డిబిఎస్‌లో ఓరియంటేషన్ ప్రోగ్రాం




**కావలి, అక్టోబరు 12 ప్రభాతవార్త** కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ప్రథమ సంవత్సర విద్యార్థుల తరగతుల ప్రారంభం సందర్భంగా ఓరియంటేషన్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దామిశెట్టి శ్రీనివాసులనాయుడు, కార్యదర్శి డాక్టర్ దామిశెట్టి బాలసురేష్‌బాబులు మాట్లాడారు. ప్రతి విద్యార్థి లక్ష్యం సాధించే దిశగా విద్యనందుకునేలా బోధన జరుపుతున్నామన్నారు. తల్లిదండ్రుల ఆశయాలు ఫలించేలా ప్రణాళిక బద్ధంగా విద్యార్థులు ముందుకు నడవాలన్నారు. ఈ కళాశాలలో ఇప్పటి వరకు పదిబ్యాచ్‌ల విద్యార్థులు బయటకు వెళ్లారన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ, ప్రైవేట్, సాఫ్ట్‌వేర్ రంగాలలో స్థిరపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు, కళాశాల ఎవో జి.రమేష్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు



**మనుబోలు, అక్టోబరు 12 ప్రభాతవార్త** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం సమాచార హక్కు చట్టంపై అవగాహన సమావేశం నిర్వహించారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా అక్టోబరు 2వ తేది గాంధీ జయంతి నుండి మండలంలో ప్రతి పంచాయతీలో సమావేశం నిర్వహించి సమాచార హక్కు చట్టంపైన అవగాహన కార్యక్రమాలు ముగింపు దశకు చేరుకున్నాయి. చివరి రోజు బుధవారం పంచాయతీ, సచివాలయ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు గురించి, వివిధ సేవలు గురించి ప్రజలు వివరాలు అడిగితే జవాబుదారితనంగా అందజేసేందుకు సిద్ధంగా వున్నట్లు ఎంపిడివో గండవరం వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజలు ఎవరు అడిగినా ఆన్‌లైన్‌లో వున్న వివరాలను సమాచార హక్కు చట్టం కింద ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇవోపిఆర్‌డి పుట్టా వెంకట రమణయ్య, హౌసింగ్ ఎఇ రవికుమార్, సూపరింటెండెంట్ రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు కృష్ణవేణి, అనిత, విమల, రాజేశ్వరి, సోని, అంకయ్య,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## క్లస్టర్ సమావేశాన్ని జయప్రదం చేయాలి



**వింజమూరు, అక్టోబర్12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో 14 వ తేదీన టిడిపి క్లస్టర్ సమా వేశాన్ని జయప్రదం చేయాలని మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వింజమూరు-కావలి మెయిన్‌రోడ్డు వెంబడి, శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఎస్‌విఎస్ కళ్యాణమండపంలో శుక్రవారం ఉదయం 10గంటలకు సమావేశం జరుగుతుందన్నారు.ఈ సమావేశానికి ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావు, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జిల్లా మాజీ జడ్పీటిసి చైర్మెన్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి చెంచలబాబు యాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. ఈసమావేశానికి మండలంలోని టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్‌కమిటీ కన్వీనర్‌లు , టిడిపి అనుబంధ సంఘాల నాయకులు , అన్ని గ్రామాలకు చెందిన టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

## టి.డి.పి మండల సమన్వయకమిటి సమావేశాన్ని జయప్రదం చేయండి

**జలదంకి, అక్టోబర్12, ప్రభాతవార్త:** గురువారం జలదంకిలో మండల తెలుగుదేశం పార్టీ సమన్వయకమిటి సమావేశం జరుగుతుందని దానిని జయప్రదం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు పులిగుంట.మదురెడ్డి పిలుపునిచ్చాడు.స్తానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి ఉదయగిరి మాజీ శాసనసభ్యుడు బొల్లినేని రామావావు,మాజీ శాసనసభ్యుడు కంభం విజయరామిరెడ్డి,మాజీ జడ్.పి చైర్మన్ చెంచల్‌బాబు యాదవ్ తదితరులు హాజరౌతారని ఆయన పేర్కొన్నారు కావున మండలంలోని తెలుగుదేశంపార్టీ క్లస్టర్ ఇన్‌చార్జులు,గ్రామ కమిటి అధ్యక్షులు,పార్టీ అనుభందాలసంఘ నేతలు,పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎన్.టి.ఆర్ అభిమానులు హజరుకావాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

## భూసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోండి

**ముత్తుకూరు, అక్టోబర్12, ప్రభాతవార్త:** వై.ఎస్ జగనన్న భూరక్షా పథకం కింద జరుగుతున్న భూములకు సంబందించి రీసర్వే చేయించుకోవాలని సర్వేయర్ కామే శ్వరరావు అన్నారు ముత్తుకూరు మండలంలోని బ్రహ్మదేవం,పిడతాపోలూరు,మామిడిపూడితో పాటు పలుగ్రామాలలో రైతుల భూములపై రీసర్వే జరుగుతుందని రైతులందరూ ఈసర్వేకు సహకరించాలని కోరారు.

## ప్రతి కార్యకర్తనూ ఆదుకుంటాం



**నెల్లూరురూరల్, అక్టోబరు12 ప్రభాతవార్త** రూరల్ నియోజకవర్గంలో ప్రతి వైకాపా కార్యకర్తనూ ఆదుకుంటామని వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. రూరల్ పరిధిలోని సజ్జాపురం గ్రామానికి చెందిన నాయకులు బుధవారం వైకాపా రూరల్ కార్యాలయంలో వైయస్సార్సీపిలో చేరారు. వారిని పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, రూరల్‌లో వైకాపా నాయకులు, కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సాధనే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరినవారికి తమ ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుందన్నారు. నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త రుణం తీర్చుకుంటామని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దత్తత విద్యార్థులకు దుస్తులు అందచేసిన సురేంద్ర

**నెల్లూరు అక్టోబర్ 12, ప్రభాతవార్త-వైద్యం** అభాగ్యులైన ఇద్దరు పేద విద్యార్థులకు ప్రముఖ నెఫ్రాలజిస్ట్ స్థానిక జయభారత్ ఆసుపత్రిలో బుధవారం రూ.10వేల విలువైన కొత్త దుస్తులను అందించారు. పిల్లలు ఇద్దరిని ఎస్‌ఓఎస్ చిల్డ్రన్స్ విలేజ్, ఏర్పాటు అనే సంస్థ దత్తత తీసుకుని చదివిస్తోంది. అబ్బాయిని స్థానిక మాగుంటలేఅవుట్‌లోని విశ్వసాయి కళాశాలలో, పాపను తిరుపతి కార్పొరేట్ స్కూలులో చదివిస్తోంది. ఈ విషయాన్ని తెలుసుకున్న డాక్టర్ సురేంద్ర పిల్లల మామ శివశంకర్‌ను పిలిపించి దుస్తులు అందచేశారు. ఈ సందర్భంగా జయభారత్ ఆసుపత్రి జనరల్ మేనేజర్ గురుప్రసాద్ మాట్లాడుతూ గతంలో డాక్టర్ సురేంద్ర, వారి కుటుంబసభ్యులు ఇద్దరి పేద విద్యార్థులను చదివించగా వారు ఇప్పుడు డాక్టర్లుగా స్థిరపడ్డారన్నారు. డాక్టర్ సురేంద్ర పలు సందర్భాల్లో పేద విద్యార్థులకు సాయపడ్డారని కొనియాడారు. అందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టోర్ ఇన్‌ఛార్జ్ పద్మావతి పాల్గొన్నారు.

## నేటి నుండి పంచాయితీరాజ్ ఇంజనీర్ల నిరసన



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 12 ప్రభాతవార్త** న్యాయమైన డిమాండ్ల సాధనకై ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంఘ సంయుక్త కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం నుండి జిల్లావ్యాప్తంగా పంచాయితీరాజ్ ఇంజనీర్లు నిరసన కార్యక్రమాలలో పాల్గొంటారని జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీర్ల సంయుక్త కార్యాచరణ కమిటీ ప్రతినిధులు జేఏసీ సెక్రటరీ జనరల్ మున్వర్, వైస్‌చైర్మన్ బాబూరావు, జేఏసీ నాయకులు జీసీవెంకయ్య,ఎస్‌కెరఫీలు పేర్కొన్నారు. ఇందుకు సంబందించి బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నెల్లూరులోని పాత జిల్లాపరిషత్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దశలవారీగా ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. ఇందులో భాగంగా ఈనెల 13నుండి 15 వరకు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరుకావడం, 17 నుండి 19వ తేదీ వరకు భోజన విరామ సమయంలో ఎస్‌ఈ, ఈఈ, డివిజన్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టడం, 20వ తేదీ విజయవాడలోని పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ చీఫ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం, 24వ తేదీ నుండి సహాయ నిరాకరణ చేయడం జరుగుతుందన్నారు. 1.10.208-31.05.19 మధ్యకాలంలో జరిగిన ఉపాధిహామీపథకం పనులు, ఎస్‌డీఎఫ్ పనులకు సంబందించి పంచాయితీరాజ్ ఇంజనీర్లపై ఎటువంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోకూడదని, ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల (రైతుభరోసాకేంద్రాలు, సచివాలయాలు, డిజిటల్‌లైబ్రరీలు) నిర్మాణాలకు సకాలంలో సిమెంట్, స్టీల్ తదితరాలు సరఫరా కాకపోవడం, చేసిన పనులకు బిల్లులు ఇవ్వకపోవడం కారణంగా నిర్దేశించిన గడువులో ఆయా భవనాల నిర్మాణం పూర్తికానందుకు పంచాయితీరాజ్ ఇంజనీర్లకు బాధ్యులను చేయవద్దని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే ఎటువంటి విచారణ, తగిన కారణాలు లేకుండా పంచాయితీరాజ్ ఇంజనీర్లపై చర్యలు తీసుకోవద్దని...ఖాళీగా వున్న ఏఈ-ఏఈఈ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని...ప్రభుత్వ పనులకు సరఫరా చేస్తున్న సిమెంట్ నిల్వచేసుకొనే గోడవున్లు లేనందున ఆ పద్ధతిని రద్దుచేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇక శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు, డేటా ఎంట్రీఆపరేటర్లకు, సాంకేతిక సహాయకులకు ప్రతినెలా సక్రమంగా వేతనాలు చెల్లించాలని..డీఈఈలకు ఆరు నెలలుగా చెల్లించాల్సిన వాహనాల అద్దెలను చెల్లించాలని..ఏఈ-ఏఈఈలకు ఏడాదిగా చెల్లించాల్సిన ఫిక్స్‌డ్ టీఏను చెల్లించాలని..కొత్తగా ఏర్పాటైన జిల్లాలకు ఎస్‌ఈ, ఈఈ పోస్టులను మంజూరు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. న్యాయమైన ఈ డిమాండ్ల సాధనకు పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంఘ సంయుక్త కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు జరిగే నిరసన కార్యక్రమాలకు జిల్లాలోని పంచాయితీరాజ్ ఇంజనీర్లు విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## సంక్షేమ రాజ్య స్థాపనే లక్ష్యం



**నెల్లూరురూరల్, అక్టోబరు12 ప్రభాతవార్త** రాష్ర ంలో సంక్షేమ రాజ్యం వైయస్సార్సీపి పాలనలోనే సాధ్యమయిందని వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం కాకుపల్లి గ్రామంలో రూ.40లక్షల అంచనాలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎంపిపి బూడిద విజయకుమార్‌తో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుండి అర్హులయిన ప్రతిఒక్కరికీ సంక్షేమాన్ని అందిస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమం అన్న అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రస్తుతం ముఖ్యమంత్రి పాలన కొనసాగుతోందన్నారు. ప్రారంభించిన ప్రతి పనినీ పూర్తిచేసే లక్ష్యంతో ఎమ్మెల్యే కోటంరెడ్డి పనిచేస్తున్నారన్నారు. సంక్షేమం అమలులో దేశానికే ఆదర్శంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నిలుస్తున్నారన్నారు. కరోనాను సైతం ప్రత్యేక ఏర్పాట్లతో రాష్ట్రప్రభుత్వం అధిగమించగలిగిందన్నారు. ఈకార్యక్రమంలో కోఆప్షన్‌సభ్యులు అల్లాభక్షు, మండల ఉపాధ్యక్షులు రవీంద్రరెడ్డి, సర్పంచ్ కోసూరు సుభాషిణి, ఎంపిడిఓ శైలేంద్రకుమార్, స్థానిక నాయకులు కేశవులు గౌడ్, ఈశ్వరయ్య తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికవర్‌లో రొమ్ము కాన్సర్ వైద్యశిబిరం



**నెల్లూరురూరల్, అక్టోబరు12 ప్రభాతవార్త** రొమ్ము కాన్సర్ వ్యాధులపై అవగాహన అవసరమని మెడికవర్ హాస్పటల్ సెంటర్‌హెడ్ డాక్టర్ గణేష్ నాగిరెడ్డి తెలిపారు. అంతర్జాతీయ ఆరోగ్య ప్రచార కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుధవారం హాస్పటల్ ఆడిటోరియంలో వైద్యబృందం, సిబ్బందికి ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడుతూ, కాన్సర్ వ్యాధులను నిలువరించేందుకు మెడికవర్ కృషి చేస్తోందన్నారు. వ్యాధి నివారణ, అవగాహన కోసం ప్రత్యేక వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా రూ.4999లు అయ్యే పరీక్షలను రూ.1499లకే నిపుణుల సంప్రదింపులతో పాటూ అంది స్తున్నామన్నారు. వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే నివారణ సులభసాధ్యమన్నారు. ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యశిబిరానికి సంబంధించిన బ్రోచర్‌ను మెడికవర్ హాస్పటల్స్ ఎండి డాక్టర్ గుండాల అనిల్‌క్రిష్ణారెడ్డి తండ్రి హనుమారెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, అత్యాధునిక వైద్య సేవలతో పాటూ అనుభవజ్ఞులైన వైద్యబృందం అందుబాటులో ఉన్న కారణంగా అతిక్లిష్టమైన చికిత్సలు తమ హాస్పటల్‌లో చేయగలుగుతున్నామన్నారు. ఈనెల 31వతేదీ వరకూ వైద్యశిబిరం కొనసాగుతుందన్నారు. ఆంకాలజిస్ట్‌లు డాక్టర్ శ్రీవిద్య, ఆర్ఇఎ ముత్తు, వెంకటేశ్వరరెడ్డి, రంగరామన్, అవినాష్, శ్రేయాస్, ప్రియ, డాక్టర్ సాయికృష్ణమోహన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్, ఆపరేషన్ హెడ్ జగదీష్, రీజనల్ మార్కెటింగ్ హెడ్ ఉదయభాస్కర్, మార్కెటింగ్ మేనేజర్ మధు, డాక్టర్ సహస్ర, పిఆర్‌ఓ చందువర్మ, కోఆరినేటర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## పరిశుభ్రతతో నే మంచి ఆరోగ్యం



**చేజర్ల, అక్టోబర్12, ప్రభాతవార్త:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం వలనే మంచి ఆరోగ్యంతో ఉండగలమని సిడి అండ్ ఎన్‌సిడి మరియు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం జిల్లా సమన్వయకర్త డాక్టర్ సుధీర్ పేర్కొన్నారు. చేజర్ల మండలం ఆదూరుపల్లిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలను బుధవారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు , మరుగుదొడ్ల నిర్వహణ, పరిసరాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన దోమల ఉధృతి తగ్గుతుందని తద్వారా ఆరోగ్యంగాఉండవచ్చన్నారు. బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు . సక్రమమైన పద్ధతిలో ఆరోగ్య నియమాలను పాటించకపోవడం వలన కలిగే అనర్ధాల గురించి వివరించారు. పాఠశాలలోని వసతుల గురించి, విద్యార్థుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సమస్యల్లో ఎలాంటి వ్యక్తిగత సమస్యలున్నప్పటికీ డాక్టర్ల వద్ద సమ్యను తెలియజేసి మందులు పొందాలని ఆయన సూచించారు.డాక్టర్ వెంకటాచలపతి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో పాఠశాలకు పంపారని, పాఠశాలలో నూరుశాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరుప్రతిష్టలు తీసుకురావచ్చన్నారు. పాఠశాలలో ప్రథమస్థానం సాధించిన వారికి బహుమతిని ప్రకటించారు. విద్యార్థులకున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో చిత్తలూరు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ నవీన్, డాక్టర్ జ్యోతి, ప్రిన్స్‌పుల్ భీమవరపు శైలజాకుమారి, ఎంఎల్‌హెచ్‌వి మాధురి, గురుకులం సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా బొగ్గు బట్టీల నిర్వహణ



**ఉదయగిరి అక్టోబర్ 12 ప్రభాతవార్త:** ఉదయగిరి అటవీరేంజి పరిధిలో ఇష్టారాజ్యంగా చెట్లు నరుకుతు అక్రమంగా బొగ్గు బట్టీలు ఏర్పాటు చేసి నిబందనలు తుంగలో తొక్కి బొగ్గుకాలుస్తున్నారు. ఉదయగిరి రేంజి అటవీశాఖ అదికారులు ఎంత మాత్రం పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది. లక్ష్మీపురం, నాయుడుపల్లి,నందిపాడు, ప్రాంతాలలో నిర్వహిస్తున్న బొగ్గు బట్టీలలో సగానికి పైగా లైసెన్స్‌లు లేవని తెలుస్తొంది.నాయుడుపల్లిలో నిర్వహించే బట్టి బర్నింగ్ లైసెన్సతో లక్ష్మీపురంలో బట్టీలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పర్యావరణ శాఖ అనుమతితోపాటు అటవీశాఖ ద్వారా ప్రత్యేక అనుమతులు పొందినప్పుడు మాత్రమే బొగ్గు బట్టీలు నిర్వహించాల్సి వుంది. అంతే కాకుండా బట్టీలను ప్రతి నిత్యం అటవీశాఖ అధికారులు తనిఖీ చేయాల్సిన అవసరం ఉంది. అవేమి లేకుండా బట్టీల నిర్వహకులను స్వతంత్రంగా వదలివేయడంతో నిబంధనలు ఉల్లంఘించి తమకు నచ్చిన చెట్లును నరికి బొగ్గుగా మారుస్తు న్నారు. లక్ష్మీపురం,నాయుడుపల్లి, బొగ్గుబట్టీలు ఆఖస్మికంగా తనీఖి చేస్తు తుమ్మ,వేప,ఇతర కలపను గుర్తించ వచ్చు. అటవీ శాఖ అధికారులు పట్టించుకోకవడంతో అనేక ఆరోపణలు వెల్లుత్తుతున్నాయి.ఇప్పటికైనా అటవీ అధికారులు స్పందించి బొగ్గుపట్టిలు నిఘాపెట్టాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## ఆలయానికి విరాళం



**కందుకూరు,అక్టోబర్12,ప్రభాతవార్త:**టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ పలువురికి ఆర్థిక సహాయం అందజేశారు.ఇందులో ప్రసిద్ధి చెందిన దేవాలయాలకు కూడా ఆయన సహాయం అందించడం జరిగింది.బుధవారం లింగసముద్రం మండలం అన్నెబోయినపల్లె గ్రామంలోని గంగమ్మతల్లి ఆలయానికి 50,000రూపాయల విరాళాన్ని స్థానికులకు అందజేశారు.కందుకూరు పట్టణంలోని పలువురికి ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు.1వ వార్డులోని ఏకలవ్య నగర్‌లో అంగవైకల్యంతో జీవనానికి ఇబ్బంది పడుతున్న ఎస్‌కె మస్తాన్‌కు 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.అలాగే రోడ్డు ప్రమాదంలో భార్యను కోల్పోయిన దాసరి అంజయ్య అనే వృద్ధుడికి మరో 10వేల రూపాయలు సహాయం చేశారు.పూటగడవని నూకతోటి తిరుపాల్ కుటుంబానికి 10వేల రూపాయలు అందించి ఆదుకున్నారు.

## 18న విజయవాడ ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాలలో మెగా జాబ్‌మేళా

**ఉలవపాడు, అక్టోబరు 12, ప్రభాతవార్త :** కమీషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు విజయవాడలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 18న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారని ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీఎల్ సుధారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేరొందిన 20 కంపెనీల్లో నియామకాలు కోసం లాజిస్టిక్ సెక్టార్ స్టిల్ కౌన్సిల్ అండ్ లాజిస్టిక్ ఎల్ఎస్‌సీ వారి ఆద్వర్యంలో డిగ్రీ పూర్తయిన విద్యార్థుల కోసం ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 2020-21, 2021-22 విద్యా సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, 3 సెట్లు జిరాక్స్ కాపీలు, ఫొటోలతో హాజరు కావాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు తమిళనాడు, తెలంగాణ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 9581706369 నెంబరును సంప్రదించాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీ ఖాతాలకు రూ.41,15,075లు జమ

**ఉలవపాడు, అక్టోబరు 12, ప్రభాతవార్త :**ఉలవపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు 2021-22 సంవత్సరానికి రెండో విడత 15 ఫైనాన్స్ బేసిక్ గ్రాండ్ ప్రభుత్వం వారు గ్రామ పంచాయతీలకు నిధులు మొత్తం రూ.41,15,075 రూపాయలను పంచాయతీ ఖాతాలకు జమ చేయడం జరిగిందని ఎంపీడీఓ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం



**వలేటివారిపాలెం అక్టోబరు 12, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎంపీడీవో రఫీక్ అహ్మద్ ప్రజలకు సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆయన పంచాయతీ కార్యదర్శులు, వైద్యసిబ్బందితో సమావేశమైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైరల్ జ్వరాలు ప్రభలే ప్రమాదం ఉందన్నారు. వీటి పట్ల ఇటు ప్రజలు అటు వైద్యసిబ్బంది సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఆయన పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను సమకూర్చుకోవాలని ఎంపీడీవో సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో పులి శివరామయ్య ఈవోఆర్డీ కె.సుమంత్‌తోపాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా

**వలేటివారిపాలెం అక్టోబరు 12, ప్రభాతవార్త:** నలదలపూరు సమీపంలోని దప్పళంపాడు గ్రామానికి చెందిన చెరుకూరి వెంకటేశ్వర్లు ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండడంతో సెబ్ అధికారులు అడ్డుకున్నారు. ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకొని వలేటివారిపాలెం పోలీసులకు అప్పగించారు. స్థానిక ఎస్సై సుదర్శన్ కేసునమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## చేజర్ల పరామర్శలు



కోవూరు అక్టోబర్ 12 ప్రభాతవార్తకోవూరు మండ లానికి సంబంధించిన టిడిపి పి రాంబాబు,కె వెంకటేశ్వర్లు ఇటీవల ప్రమాదంలో గాయపడి ఇంటి దగ్గ ర ఉండడంతో వారిని బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి పరామ ర్శించారు.ఈ సందర్భంగా ప్రమాదానికి గల కార ణాలు వారిని అడిగి తెలుసుకొని వారిని ఓదా ర్చారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నా యకులు రవికుమార్,విజయ్, సూర్య,కలీల్, హుమయూన్ తదితరులున్నారు.

## బధిరుల వివాహ వేదికను సద్వినియోగం చేసుకోండి

**నెల్లూరుటౌన్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ మాట్రిమోటీ సొసైటీ ఆఫ్ బధిరుల(డెఫ్) ఆద్వర్యంలో బధిరుల(మూగ,చెవిటి)పెండ్లి సంబంధాలను ఏర్పాటు చేస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు టి.శివప్రసాద్,ప్రధాన కార్యదర్శి ఎం.అవినాష్ ఒక ప్రకటనలో తెలిపారు.కాకినాడ నగరంలోని ఏపిఎన్‌జిఒ హోమ్ పంక్షన్‌హాల్ నందు 16వ తేది ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు వివాహ పరిచయ వేదిక జరుగుతుందని తెలిపారు.బయోడేటాతో పాటు పాస్‌పోర్టు సైజు ఫోటోలు తీసుకుని రూ.500 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి వివాహ పరిచవేదికలో పాల్గోన వచ్చునన్నారు.ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం బోజనం ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కుల,మత ప్రతిపాదికన అన్నికులాల బధిర,మూగ,చెవిటి వారు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.వివరాలకు 9441956870కు సంప్రదించాలని కోరారు.

## ఎంఎల్‌సి ఎన్నికలపై దృష్టి సారించాలి

**కోవూరు అక్టోబర్ 12 ప్రభాతవార్త;** త్వరలో జరగనున్న పట్టభద్రుల ఉపాధ్యాయ ఎన్నిలకు సంబంధించి ప్రతి వార్డులో కనీసం 5 మంది ఓటర్లను చేర్పించేలా పార్టీనాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా బిజెపి అధ్యక్షులు జి భరత్‌కుమార తెలిపారు.కోవూరులోని గుర్రం రామయ్య కళ్యాణ మండపంలో బుధవారం ఆయన ఇందుకు సంబంధించి పార్టీనాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలపై ప్రజలలో అవగాహన కల్పించేలా నాయకులు దృష్టి పెట్టాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మార్చి వేసి తమ పథకాలుగా చెప్పుకోవడం ఈ ప్రభుత్వానికి తగదని అన్నారు.ఈ సందర్భంగా వార్డులవారిగా సమీక్షించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం విజయలక్ష్మీ, సీనియర్‌పార్టీనాయకులు రాఘవయ్య, ఐ రాఘవేంద్ర ,విజయ్‌కుమార్, ఎం శ్రీనివాసులు,కాసా శ్రీనివాసులు, మండల పార్టీ అద్యక్షులు రఘురామయ్య,తదితరులున్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం నేటి నుండి

**ఆత్మకూరు,అక్టోబర్12,ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పంచాయతీ కార్యాలయ సచివాలయంలో 1,2వార్డుల పరిధిలో గురువారం ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. గురువారం ఉదయం 10గంటలకు మున్సిపల్ పరిధిలోని శ్రీధర్‌గార్డెన్స్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి పరిచయ కార్యక్రమం ఉంటుందన్నారు. 15,16తేదీల్లో మర్రిపాడు మండలం చిలకపాడు సచివాలయ పరిధిలో, 17,18తేదీల్లో ఏఎస్‌పేట మండలంలోని గుంపర్లపాడు సచివాయల పరిధిలో, 19,20తేదీల్లో అనంతసాగరం మండలం బొమ్మవరం సచివాలయ పరిధిలోపర్య టిస్తా రన్నారు. 20న నెల్లూరు విపిఆర్ కన్వెన్షన్ నందు వైసిపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన తూర్పురాయలసీమ పట్టభద్రుల, తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులతో నియోజకవర్గ శాసనస భ్యులు, సమన్వయకర్తల సమావేశంలో పాల్గొంటారు. వైసిపి నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

**సర్టిఫికేట్ పోయినది**

మేదా ఆషా తండ్రి మేదా శ్రీధర్ రెడ్డి, అన్నారెడ్డి పాళెం, సంగం మండలం, నెల్లూరు జిల్లా కాపురస్తులమైన నేను మా గ్రామం నుండి సంగం వెళ్తుండగా మార్గం మధ్యలో నా ఇంటర్మీడియట్ సర్టిఫికేట్ H.T.No.4189152 పోయినది. సదురు సర్టిఫికేట్ ఎవరికైనా దొరికిన యడల ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేసి, అందించినవారికి తగిన పారితోషకం ఇవ్వబడును. మేదా ఆషా, అన్నారెడ్డి పాళెం, సంగం మండలం, నెల్లూరు జిల్లా. ఫోన్: 8296757129

**డాక్యుమెంట్ పోయినది**

నా క్లయింటు షేక్ సందాని బాషా తండ్రి లేట్ గౌస్‌మోహిద్దీన్ ఇచ్చిన సంజాయిషీ మేరకు నా క్లయింటు యొక్క House and Site ఒరిజినల్ లింకు డాక్యుమెంటు నెం. 383/ 1990, బుచ్చిరెడ్డిపాళెం బస్టాండు వద్ద జెరాక్స్ సెంటర్ నందు పోయినది. ఎవరికైనా ఈ డాక్యుమెంట్ దొరికిన యెడల క్రింది అడ్రస్సుకు సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

షేక్ సందాని బాషా, సెల్ నెం.78424 24434

సం/- ఐ.నరసింహారావు B.A., B.L అడ్వకేట్ & నోటరీ సెల్ నెం. 9848414967

# ఇంజనీరింగ్ సిబ్బంది కాంట్రాక్టర్లకు వర్కుషాపు

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** పర్యావరణం-సామాజిక నిబంధనలపై నెల్లూరు, ప్రకాశంజిల్లాలకు చెందిన ఇంజనీరింగ్ సిబ్బంది-కాంట్రాక్టర్లకు ఒకరోజు వర్కుషాప్ బుధవారం నెల్లూరులోని పంచాయితీరాజ్ ఎస్ఈ కార్యాలయంలో జరిగింది. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆర్థికసాయంతో మంజూరుకాబడ్డ ఆంధ్రప్రదేశ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ (ఏపీఆర్ఆర్‌పీ)కు సంబంధించిన పర్యావరణ-సామాజిక రక్షిత నిపుణులు డాక్టర్ డీకేడిరాజా ఈ సందర్భంగా ఆయా అంశాలపై ఇంజనీరింగ్ సిబ్బందికి, పంచాయితీరాజ్ కాంట్రాక్టర్లకు అవగాహన కల్పించారు. వర్కుషాప్‌లో పాల్గొన్న పంచాయితీరాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సాంబశివరావులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ (ఏపీఆర్ఆర్‌పీ) కింద ఉమ్మడి నెల్లూరుజిల్లాకు రూ. 316 కోట్ల రూపాయల నిధులతో 409 కిలోమీటర్ల నిడివి కలిగిన రోడ్లు మంజూరయ్యాయన్నారు. అందులో ఇప్పటివరకు 250 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం పూర్తిచేసి 129 అవాసప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించామన్నారు.



# సీఐటీయూ కుమార్‌కి మాతృవియోగం

**వలేటివారిపాలెం అక్టోబరు 12, ప్రభాతవార్త:** సీఐటీయూ నేత జీవీబి కుమార్ మాతృమూర్తి రంగమ్మ అనారోగ్యంతో నెల్లూరులోని చికిత్సపొందుతూ మంగళవారం మృతి చెందారు.స్వగ్రామం ఏలూరుపాడులో గల ఈమె మృదేహాన్ని పలువురు సీపీఎం,సీఐటీయూ నేతలతోపాటు పలువురు బందుమిత్రులు బుధవారం సందర్శించి నివాళులు అర్పించారు.ఆమె ఆత్మకుశాంతి చేకూరాలని కోరారు. కుమార్‌ను ఓదార్చారు. కార్మికసంఘాల ద్వారా ప్రజాఉద్యమబాట ప్రజాసేవకు తన తల్లి రంగమ్మ స్ఫూర్తిదాయకమని కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మూలం రమేష్,జాలా అంజయ్య, ఎస్‌ఏ గౌస్, జి.వెంకటేశ్వర్లు, జి శ్రీనివాసులు, శేషయ్య, కొమరగిరి వెంకటేశ్వర్లు,సాధు చెన్నకేశవులు, ఎం.సుబాను, దువ్వూరి జాన్, బి.రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.



# మోచర్ల అంతర్గత రోడ్లు అధ్వానం

**గుడ్లూరు,అక్టోబర్12,ప్రభాతవార్త:** మండలలో పెద్దపంచాయతీలో ఒకటైన మోచర్ల గ్రామపంచాయతీలో అంతర్గత రోడ్లన్నీ అద్వానంగా మారాయి. తెట్టు,మోచర్ల,ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో ఈ పరిస్థితి మరింత అద్వానంగా ఉంది.కొన్నిచోట్ల రోడ్లు వేయకపోవడం, మరికొన్నిచోట్ల వేసిన రోడ్లు పాడవ్వడం జరిగింది.మరికొన్నిచోట్ల సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేసినా మట్టి రోడ్లకంటే దారుణంగా ఉన్నాయి.చిన్నపాటి వర్షానికే సిమెంట్ రోడ్డుమీద నీళ్ళు నిలబడి రోజుల రొచ్చుగుంటగా ఉన్నాయి. గతంలో చెరువులు తెగిపోయినప్పుడు గ్రామంలో కొన్నిచోట్ల 2కోట్ల రూపాయల వ్యయంతో అంతర్గత సిమెంట్ రోడ్లు నిర్మించారు.అవి పూర్తిగా మట్టి పేరుకుపోయి,నీళ్ళు నిలబడి రాకపోకలకు తీరని అంతరాయం ఏర్పడు తోంది.కొన్నిచోట్ల డ్రైన్లు కూడా పూడిపోయాయి.వర్షపు నీరు,ఇంట్లో నుంచి వచ్చే మురుగునీరు,రోడ్లపైనే ఉన్నాయి. దీంతో సీజనల్ వ్యాధులు చుట్టుముట్టాయి.పంచాయతీ వారు,సిబ్బంది,సచివాలయం,వాలంటీర్లు సైతం పట్టించు కోలేదు.తరుచూ అంటువ్యాధులు ప్రభలి గ్రామస్తులు ఆసుపత్రి పాలవుతున్నారు.ఇప్పటికైనా స్పందించి రోడ్లు బాగుచేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# 62 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్ధాపన

**కోవూరు అక్టోబర్ 12 ప్రభాతవార్త** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయితీ పరిధిలో 62 లక్షలతో మంజూరు అయిన గ్రామ సచివాలయం,రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణ పనులకు బుధవారం సాంప్రదాయ బద్దంగా పూజా కార్యక్రమాలతో శంకుస్ధాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాగార్జున కనస్ట్రక్షన్ అధినేత గండవరపు వసంతకుమార్‌రెడ్డి మాట్లాడుతు రాష్ట్ర లోటు బడ్జెట్‌లో ఉన్న ముఖ్యమంత్రి సంక్షేమం,అభివృద్ధి పైనే దృష్టిపెట్టారని అన్నారు.కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసు కొని నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాదిరూపాయాలు నిధులు తెచ్చి అబివృద్ధి చేస్తున్నారని కొనియాడారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీహరి, పంచాయి తీరాజ్ ఏఇ పరమేశ్వరలింగం,గ్రామ సర్పంచ్ ప్రమీ లమ్మ, ఎంపిటిసి సభ్యురాలు కళ్యాణి, మండల వై సిపి ప్రధానకార్యదర్శి సుధాకర్, నేతలు నందగోపాల్‌రెడ్డి,సుధీర్‌రెడ్డి,తదితరులున్నారు.



# డాక్టర్ వెంకటచలపతి సేవలు అమోఘం

**చేజర్ల,అక్టోబర్12,ప్రభాతవార్త:** చేజర్ల మండలం చిత్తలూరు పిహెచ్‌సిలో వైద్యాధికారిగా పనిచేసి బదిలీ అయిన డాక్టర్ నీళ్ళ వెంకటాచలపతి సేవలు అమోఘమని చిత్తలూరు మాజీ సర్పంచ్ మోదేపల్లి పెంచలనాయుడు పేర్కొన్నారు . బుధవారం చిత్తలూరు ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో వెంకటాచలపతి సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పెంచలనాయుడు మాట్లాడుతూ కరోనా సమయంలో రోగులకు విశిష్టమైన వైద్యసేవలు అందించి ప్రాధమిక ఆరోగ్యకేంద్రానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చారన్నారు. రోగులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సేవలు అందించడంలో చలపతి చూపిన చొరవ అమోఘమన్నారు. జిల్లా అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఒ, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వెంకటప్రసాద్ మాట్లాడుతూ చిత్తలూరు ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యసేవలు అందించి బదిలీ అయిన వెంకటచలపతి అంకితభావంతో విధులు నిర్వర్తిం చేవాడన్నారు. వెంకటాచలపతిని పలువురు శాలువాలు, పూల మాలలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. కరోనా కష్టకాలంలో ఆయన చేసిన సేవల గురించి వక్తలు కొనియాడారు.

చిత్తలూరు ప్రాధమిక ఆరోగ్యకేంద్రం అవార్డు సాధించడంలోను డాక్టర్ చేసిన సేవలే ముఖ్యమన్నారు. ఈకార్యక్రమంలో చిత్తలూరు డాక్టర్లు నవీన్, జ్యోతి, చేజర్ల డాక్టర్ లు డాక్టర్ ఎం.ప్రమీ లారాజకుమారి, మాజీ సర్పంచ్ బండి శివయ్య, నేతలు మోదేపల్లి నవకృష్ణచౌదరి , మోదేపల్లి జగన్మోహన్, హెల్త్ సూపర్‌వైజర్లు సత్యవతి, సుప్రజ, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సర్వసభ్య సమావేశంలో సమస్యలు ఏకరువు



**సంగం అక్టోబర్ 12 ప్రభాతవార్త** సంగం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి కంఠాబత్తిన పద్మావతమ్మ అద్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధికారులు అభివృద్ధి నివేదికను చదివి వినిపించారు. ఎంపిడిఒ గోపి అభివృద్ధి నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపైన ప్రజా ప్రతినిదులు ప్రశ్నించారు. వెంగారెడ్డిపాళెం గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతు అన్ని మండలాలలో బిసిలకు కృష్ణ బలిజ సర్టిఫికేట్లు ఇస్తుంటే సంగం మండలంలో మాత్రం ఇవ్వడం లేదని అన్నారు. అలాగే కులధృకరణ సర్టిపికేటు ఇవ్వాలంటే టి .సి లు తీసుకొని రమ్మని చెబుతున్నారని ఇదెక్కడ న్యాయమని ఆయన ప్రశ్నించారు. చదువుక్ను వారు టిసిలు తేగలరు చదువులేని వారు టిసిలు ఏలా తేగలరని ఆయన ప్రశ్నించారు. రెవిన్యూ అధికారులు విఆర్‌ఒని, విఆర్‌ఎలను విచారించి సర్టిఫ్‌కేట్లు ఇవ్వాలని వారు



కోరారు. ఎన్‌ఆర్‌జిఎస్‌లో పంటకాలువలు పూడికతీత రైతులకు అవసరమైనప్పుడు కాకుండా వాళ్లకు టార్గెట్ ఇచ్చినప్పుడు కాలువలు తొవ్వుతున్నారని ఆరోపించారు. రైతుల అవసరాలను గుర్తించి కాలువలు పూడిక తీయాలని ఆయన కోరారు. అనంతరం గాంధీజనసంఘం సర్పంచ్ చందు మాట్లాడుతు డిఫారం పట్టాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, పలు సమస్యలపైన అధికారులను ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహసిల్దారు లక్ష్మీప్రసన్న, పిఆర్‌ఎఇ జైరామిరెడ్డి, హౌసింగ్ ఏఇ ఖరిముల్లా, ట్రాన్స్‌కో ఏఇ విజయ్‌కుమార్, ఎన్‌ఆర్‌జిఎస్ ఎపిఒ వెంకటనారాయణ, తదితరులు పాల్గోన్నారు.

## అధికారులు,ప్రజాప్రతినిదుల సమన్వయంతో సత్పలితాలు



**సంగం అక్టోబర్ 12 ప్రభాతవార్త** అధికారులు, ప్రజాప్రతినిదులు సమన్వయంతో పనిచేసి గడపగడపకు మన ప్రభుత్వంలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి వి క్రమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. మండలంలోని దువ్వూరు గ్రామంలో గడగడపకు కార్యక్రమం రెండో రోజు అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన సందర్బంగా ఆయన మాట్లాడుతు అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతు న్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రజల వద్ద నుండి వినతులు స్వీకరించారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్బంగా సచివాలయ సిబ్బంది, వాలింటర్లు గజమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, జడ్‌పిటిసి సభ్యురాలు రావుల లక్ష్మీ, కంఠాబత్తిన రఘునాదరెడ్డి, వెంగారెడ్డిపాళెం సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, సీనియర్‌నాయకులు గంగపట్నం చంద్రశేఖరయ్య, సిద్దీపురం నాయకులు సూరా శ్రీనివాసులురెడ్డి, సొసైటీ అద య్యక్షులు పందిళ్లపల్లి శివకు మార్‌రెడ్డి, కోటు రమణారెడ్డి, మక్తాపురం నాయకులు ఫణేంద్రరెడ్డి, పగడాల రఘురామయ్య, దువ్వూరు నా యకులు సూరి మదన్‌మోహన్‌రెడ్డి, అమర్‌నాద్‌రెడ్డి, పెరమన నాయకులు పట్టాభిరామిరెడ్డి, సెక్రటరీ రమేష్‌బా బు, విఆర్‌ఒ ప్రసాద్‌రావు, మక్తాపురం సెక్రటరీ అరుణ, జెండాదిబ్బ నాయకులు కరకంబాకం శంకరయ్య, మం డల కోఆప్షన్ సభ్యులు మన్సూ ర్, విద్యాకమీటి చైర్మన్ ద్రోణాదుల మాదవ్, ఉపసర్పంచ్ గుర్రం నరేష్, తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్ధి పర్వతరెడ్డి



**కావలి, అక్టోబరు 12 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్ధి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కలిశారు. బుధవారం ఆయన ఎమ్మెల్యేని దుశ్సాలువాతో సత్కరించి పూలబొకెను అందజేశారు. ఎమ్మెల్సీ అభ్యర్ధిగా తనకు పూర్తి మద్దతు ఇవ్వాలని పర్వతరెడ్డి కోరారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని ఎమ్మెల్యే దుశ్సాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు గంధం ప్రసన్నాంజనేయులు, షాహుల్ హమీద్, దామిశెట్టి సుధీర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటు నమోదును వేగవంతం చేయాలి




**కావలి, అక్టోబరు 12 ప్రభాతవార్త** తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి ఓటు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ చెప్పారు. కావలి నమస్కార్ సమావేశ మందిరంలో పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కావలి నియోజకవర్గంలోని అన్ని బూత్ కేంద్రాల పరిధిలో బూత్ అధ్యక్షులు ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. బిజెపి బలపర్చిన అభ్యర్ధి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ ట్రేడ్ మెంబర్, తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ కందుకూరి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ బిజెపి బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్ధిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బిజెపి నాయకులు, శక్తి కేంద్రాలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలన్నారు. ప్రతి పట్టభద్రుడుకు అవగాహన కల్పించి ఓటు నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. అత్యధిక స్థాయిలో ఓటు నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి, కావలి నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ అంచిపాక కమల మాట్లాడుతూ కావలి నియోజకవర్గం పరిధిలో పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలోనే కావలి నియోజకవర్గం ఈ ప్రక్రియలో ప్రథమ స్థానంలో వుండాలన్నారు. ఈ సమావేశంలో కావలి నియోజకవర్గ ఎన్నికల సహ ఇన్‌చార్జ్ సి.వి.సి.సత్యం, రాష్ట్ర మహిళా మోర్చ కార్యవర్గ సభ్యురాలు పూనూరు మాధవిరెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మురళీకృష్ణనాయుడు, బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుట్టుబోయిన మాధవరావు యాదవ్, కేతిరెడ్డి విష్ణుతేజరెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, బిజెపి నేతలు మామిడి వెంకటేశ్వర్లు, గోపిశెట్టి ప్రసాద్, కన్యాపూరి శ్రీనివాసులు, బచ్చు లక్ష్మిప్రసన్న, మర్రి శివప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శులు, మండల పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి




**అల్లూరు, అక్టోబరు 12 ప్రభాతవార్త** అల్లూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో బుధవారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల భవిష్యత్ కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్ది విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్నారన్నారు. అల్లూరు మండలంలో పాఠశాలల నిర్మాణంలో ఎంఇవో, హెడ్మాస్టర్లు ప్రజాప్రతినిధుల సహకారం లేకుండానే నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయాధికారులు, రెవెన్యూ అధికారులు సరైన అవగాహన లేక రైతులకు పంట నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో కావలి నియోజకవర్గంలో 21 మంది ఎవోలు బలైయ్యారని అధికారుల తీరుకు విచారం వ్యక్తం చేశారు. మాజీ కావలి ఎయంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీరామకృష్ణ, ఎంపిడివో శ్రీదేవి, ఎం పిపి దర్శిగుంట శశిరేఖ, జి.సురేంద్రబాబు, జెడ్పీటీసీ వేణమ్మ, అధికారులు, సర్పంచ్‌లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## బంగారు ఆభరణాలపై రుణాలు



**వింజమూరు, అక్టోబర్12, ప్రభాతవార్త:** అతితక్కువ వడ్డీరేట్లతో సకాలంలో స్వల్ప వ్యవధిలో బంగారు ఆభరణాలపై రుణాలు మంజూరు చేయడమే కేంద్ర సహకార బ్యాంక్ లక్ష్యమని జిల్లా సహకార బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణాధికారి చల్లా శంకర్‌బాబు పేర్కొన్నారు. బుధవారం వింజమూరులోని సొసైటీ కార్యాలయంలో బ ంగారు ఆభరణాలపై రుణాలు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శంకర్‌బాబు మాట్లాడుతూ బంగారు ఆభరణాలపై రుణాలు మంజూరు పథకంలో భాగంగా ఇప్పటి వరకు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పరిధిలో 15సంఘాల్లో రుణాలు అందిస్తున్నారని నూతనంగా వింజమూరులో కూడా ఈశాఖను ప్రారంభించడం సంతోషకరమన్నారు. అంతేగాక గృహనిర్మాణాలు, గృహ తనఖా రుణాలు 6.5శాతం వడ్డీకే ఇవ్వనున్నామన్నారు. తమ ఖాతాదారులకు మొబైల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అత్యధికంగా 7శాతం వడ్డీ ఇస్తారన్నారు. సొసైటీ తరపున వాహన రుణాలు ఇవ్వనున్నా మన్నారు. నాబార్డ్ వాటర్‌షెడ్ స్కీమ్‌ల కింద 6.5శాతంకే రైతులకు రుణాలు అందిస్తామన్నారు. కేంద్ర సహకార బ్యాంక్ పరిధిలో రుణాలు పొందాలనుకునేవారికి సమయం ఆదాతోపాటు త్వరగా రుణాలు పొందే వెసులుబాటు ఉందన్నారు. అనంతరం పొదుపుసంఘాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, వైసిపి మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, నాబార్డ్ డిడిఎం రవిసింగ్ , ఆప్కాబ్ డిజిఎం ఆర్.శ్రీనివాసులు , కేంద్రసహకార బ్యాంక్ ఎజిఎం ఎస్.కె.అహ్మద్‌బాషా, స్థానిక బ్రాంచ్ మేనేజర్ రాంనారాయణ, సూపర్‌వైజర్ మల్లిఖార్జున, వింజమూరు, కుదుములదిన్నెపాడు, కలిగిరి, గరిమెనపెంట సిద్ధనకొండూరు సొసైటీల సిఇఒలు మేకల రమణయ్య, ఎస్.కె.ఖాజామస్తాన్, బి.కృష్ణారెడ్డి, పి.వెంకటేశ్వర్లు, పి.మహేంద్ర, సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు సబ్‌కలెక్టర్‌గా శోభిత

**కందుకూరు, అక్టోబర్12, ప్రభాతవార్త** కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారిగా శోభితను నియమించారు. 20 22 సంత వత్సరంలో ఐఏఎస్ అధికారిణిగా నియమితులైన ఆమెకు ప్రభుత్వం కందుకూరు సబ్‌కలెక్టర్‌గా బదిలీ చేశారు. రెండు రోజులు క్రితం ప్రభుత్వం అదేశాలు పంపడం జరిగింది. ఆర్డీవో సుబ్బారెడ్డిని బదిలీ చేశారు. బుధవారం సబ్‌కలెక్టర్ స్థానిక కా ర్యాలయంలోబాధ్యతలు స్వీకరించారు. అంతకు మునుపు జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబును కలిసి పుష్పగుచ్ఛం అందించా రు. అ నంతరం కందుకూరు వచ్చి గ్రామదేవత అంకమ్మతల్లి దేవాల యంలోకి వెళ్లి పూజలు నిర్వహించారు. తదుపరి సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించి తనను కలిసిన తహశీల్దార్లు, సిబ్బందితో ముచ్చటించారు.

## ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం



**కొడవలూరు అక్టోబర్ 12 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదేశాలు మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పథకాలను అందజేయడమే లక్ష్యంగా కోవూరు నియోజకవర్గంలో చేపట్టిన " గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంను కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి కొడవలూరు మండలం, రేగడచెలిక పంచాయితి పరిధిలోని రెగడిచెలిక, ఎన్.ఎస్.ఆర్. గిరిజన కాలనీ మరియు రాచల్లపాడు గ్రామాల నందు బుధవారం స్థానిక మండల నాయకులు, కార్యకర్తతో ,మండల అధికారులతో కలసి 34వ రోజును విజయ వంతంగా ఈ కార్యక్రమమును పూర్తి చేశా రు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామంలోని గిరిజన కాలనీ మరియు గ్రామాలలోని ప్రతి ఇంటింటకు వెళ్లి, వైఎస ఆర్ కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వారి కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలను, లబ్ధి వివరాల కరపత్రాలు అందజేయటం జరిగింది. గ్రామ ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి, వారికి లబ్ధి చేకూరేలా సచివాలయ సిబ్బందిని సంబంధిత అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో మీడియాతో అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారు అని, జగన్మోహన్‌రెడ్డి వేసిన బాటలో వెళ్తున్న మాకు, ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డీసిఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు మాట్లాడుతూ మెనిఫెస్టోలో చెప్పిన దానికి కంటే మూడింతలు ఎక్కువగానే చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసిఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీ నర్ గంధం వెంకటశేషయ్య, ఎంపిపి గాలిజ్యోతి, సరోజనమ్మ, సర్పంచ్ నల్లావుల శ్రీనివాసులు, రామన్నపాలెం కాకి శ్రీనివాసులు సిఐ కొటేశ్వరావు, ఎస్సై సుబ్బారావు, తహసీల్ధారు రమాదేవి, ఎంపి డీఓ సుబ్రహ్మణ్యం, ఇఒపిఆర్‌డి నాగరాజు, ఇరిగేషన్ ఎఇ పార్థసారధి, విధ్యుత్‌శాఖ ఎఇ రాములు, హౌసింగ్ ఎఇ రమేష్ కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్. డిఇ. లీలాప్రకాష్, ఎఇ.రమేష్, ఎంఇఒ వసంతకుమారి, ఐసి డిసిఎస్ ఎపిఎమ్ రుక్మిణి, స్థానిక మండల వైసిపి నాయకులు కరిముల్ల, ఇసనాక సునీల్‌రెడ్డి, మల్లికారున్, తిరపతి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించటమే లక్ష్యం

**నెల్లూరు, అక్టోబరు12 ప్రభాతవార్త-విద్య** వినియోగదారులకు నాణ్యమైన, నమ్మకమైన సేవలను అందిచటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కళ్యాణ్ జువెలర్స్ చైర్మన్ టిఎస్.కళ్యాణరామన్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక రామూర్తినగర్‌లో గల కళ్యాణ్ జువెలర్స్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతు నగరంలో ఉన్న తమ షోరూంను మరింత సొగబులతో పునరుద్ధరించటం జరిగిందన్నారు. తమ షోరూంలో షాపింగ్ చేసేందుకు వచ్చిన వారికి ఉన్నతమైన అనుభవాన్ని కల్పించేందుకు విలాసవంతమైన మార్పులను చేయించటం జరిగిందన్నారు. నూతన డిజైన్స్, అత్యల్ప దరలతో అందిస్తున్నామని తమ నూతన షోరూం నేటినుండి నగర వాసులకు అందుబాటులోని రావటం సంతోషంగా ఉందన్నారు. తమ షోరూంలో బంగారు కొనుగోలు చేసే వినియోగదారులకు తయారీ చార్జ్‌ల్లో 25శాతం రాయితీ ఇస్తున్నామని పేర్కొన్నారు. అలాగే రాళ్ల విలువల్లో ఫ్లాట్ 25శాతం రాయితీలను కూడా అందిస్తున్నామని లక్షరూపాయల విలువ చేసే కొనుగోళ్లపై ఇది వర్తిస్తుందన్నారు. అలాగే తమ వద్ద కొనుగోళ్లు జరిపిన బంగారు నగలపై నాలుగు అంచెల సర్టిఫికేషన్ అందిస్తున్నామన్నారు. తాము విక్రయించే నగలు అన్నీ బహుళస్వచ్ఛత పరీక్షలను ఎదుర్కొన్నవని, ప్రతి ఆభరణంపై ప్రభుత ్వ నిభందలన ప్రకారం బిఐఎస్‌హాల్ మార్క్ ముద్ర తప్పక ఉంటుందన్నారు. ముహుర్త, బ్రైడెల్, యాంటిక్, డైమండ్స్ వంటి ప్రత్యేక కలెక్షన్స్‌ను ప్రదర్శనలో ఉంచామని వినియోగదారులు తమను ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై రాష్ట్రవ్యాప్తంగా విచారణ



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 12 ప్రభాతవార్త** నెల్లూరులోని జిల్లా పౌరసరఫరాలసంస్థ మే నేజర్ కార్యాలయం వేదికగా రూ. కోట్లాది రూపాయల మేర కుంభకోణం బయటపడ్డ నేపథ్యంలో రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లా లలో వున్న పౌరసరఫరాలసంస్థ కార్యాల యాలలో తనిఖీలు చేపట్టాలని..ముఖ్యంగా ని ధుల రాబడి-చెల్లింపులపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ ద్వారా విచారణ జరిపించాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షులు చిరసాని కోటిరెడ్డి రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ వైస్‌చైర్మన్-మేనేజింగ్ డైరక్టర్ వీరప్యాండన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఆయన కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్‌కు వినతిపత్రం అందజేశారు. నెల్లూరులోని జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలో రూ. 29 కోట్ల రూపాయల నిధులు దోపిడీ అయిన విషయం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైందన్న ఆయన విచ్చలవిడిగా నిధుల దుర్విని యోగం-దారి మళ్లింపు జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రైతులు అమ్మిన ధాన్యా నికి సంబంధించిన డబ్బు వారి ఖాతాలలో జమ చేసేందుకు..రవాణా ఛార్జీలను చెల్లించేందుకు నెలల తరబ డి కాలయాపన చేస్తున్న అధికారులు రూ. కోట్లాది రూపాయలు పక్కదారి పడుతుంటే చూస్తూ ఎలా వున్నా రన్నారు. ఇంటర్నెట్ ఆడిట్‌లో ఈ అవినీతి ఎందువల్ల బయటపడలేదో తెలియజేయాలన్న కోటిరెడ్డి ఒక్క జిల్లాలో రెండున్నర సంవత్సరాల కాలంలో రూ. 29 కోట్లు స్వాహా అయితే గడచిన సంవత్సరాలలో ఎంత మేర నిధుల దుర్వినియోగం జరిగివుంటుందో ఊహించలేకపోతున్నామన్నారు. ఒక్క నెల్లూరుజిల్లాలోనే ఈ విధంగా జరగ్గా మిగిలిన జిల్లాల పరిస్దితి ఏమిటని ఆ లేఖలో ప్రశ్నించిన రాష్ట్రరైతు సంఘాల సమాఖ్యనేత ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల పౌరసరషఫరాలసంస్థ కార్యాలయాలలో తనిఖీలు జరపాల న్నారు. నెల్లూరులో జరిగిన కుంభకోణానికి సంబంధించి దోషులను చట్టపరంగా శిక్షించడంతోపాటు పక్కదా రిపట్టిన నిధులను పూర్తిగా రికవరీ చేయాలని కోటిరెడ్డి ఆ వినతిపత్రంలో రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ ఎండీ -వైస్‌చైర్మన్‌ను కోరారు.

## ప్రజా సంక్షేమం వైకాపాకే సాధ్యం

**నెల్లూరురూరల్, అక్టోబరు12 ప్రభాతవార్త** రాష్ట్రంలో ప్రజా సంక్షేమం వైకాపాకే సాధ్యమని రూరల్ ఎమ్మెల్యే



కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు రూరల్ పరిధిలో రెండవ విడత గడపగడపకూ - మనప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం 25వడివిజన్ బుజబుజనెల్లూరు చెన్నకేశవులునగర్ నుండి కొనసాగించారు. ప్రజలు వివిద సమస్యలను ఎమ్మెల్యే కోటంరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కోటంరెడ్డి హామి ఇచ్చారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అన్న అంశంపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూరల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని అన్నారు. నిరుపేద, బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా రాష్ట్రంలో వైకాపా ఆధ్వర్యంలో కొనసాగుతోన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మహిళల అండ ముఖ్యమంత్రికి పుష్కలంగా ఉందన్నారు. రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామి ఇచ్చారు. లబ్దిదారులకు ఓటియస్ పట్టాలను అందించారు. స్థానిక డివిజన్ ఇన్‌చార్జ్ బద్దెపూడి నరసింహగిరి, నాయకులు నరేష్, శేషు, రాము, హరినాయుడు తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.15.2కోట్లతో స్వర్ణాల ఘాట్ నిర్మాణం

**నెల్లూరురూరల్, అక్టోబరు12 ప్రభాతవార్త** రూరల్ పరిధిలో స్వర్ణాల చెరువులో ఘాట్‌ను రూ.15.2కోట్ల



అంచనాలతో సింహపురికే తలమానికంగా నిర్మిస్తున్నామమని స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఇరుగాళమ్మ గుడి వద్ద స్వర్ణాల చెరువులో ఏర్పాటు చేయనున్న ఘాట్ పనులను వైకాపా కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితర అధికారులతో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణేష్ ఘాట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రూ.15.2 కోట్ల నిధులను మంజూరుచేశారన్నారు. ముఖ్యమంత్రితో పాటూ నిధులు మంజూరు చేశారంటూ ధన్యవాదాలు తెలిపారు. మంజూరయిన నిధులతో అత్యంత సుందరమైన ఘాట్‌ను నిర్మిస్తామన్నారు. ఆధ్యాత్మికత ఉట్టి పడడంతో పాటూ పర్యాటక కేంద్రంగా ఘాట్‌ను తీర్చిదిద్దుతామన్నారు. గణేష్ నిమ్మజ్జనోత్వ ఘాట్ తన నియోజకవర్గంలో రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఘాట్‌ను అన్ని హంగులతో నిర్మించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ విజయలక్ష్మి, వైకాపా నాయకులు మిద్దెముర శీకృష్ణయాదవ్ తదితర అధికారులు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈద్గా అభివృద్ధికి కృషి



**నెల్లూరురూరల్, ఆగష్టు12 ప్రభాతవార్త** నగరంలోని ఈద్గా అభివృద్ధికి కృషి చేస్తానని మాజీమంత్రి, సిటి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ తెలిపారు. బుధవారం నగరంలోని 9వ డివిజన్‌లో ఆయన పర్యటించారు. స్థానిక షాదీమంజిల్‌లో రూ.25లక్షల అంచనాలతో నిర్మించిన భోజనశాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, స్థానిక ఈద్గాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. స్థానికంగా ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి మేయర్ ఖలీల్‌అహ్మద్, డివిజన్ ఇన్‌చార్జ్ వంగాల శ్రీనివాసులురెడ్డి, కార్పోరేటర్‌లు ప్రేమ్‌కుమార్, కామాక్షిదేవి తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.